# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 22 | మార్చి | 2025 పేజీలు 7


## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమవ్వగా తొలిరోజునే కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. నిబంధనల కనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్నపత్రాలను తెరిచారా ? స్ట్రాంగ్ రూంల నుండి ఎన్ని గంటలకు ప్రశ్నపత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి. ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా ? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా ? లేదా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రాజాగౌడ్, కవిత ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులు పోటీకి సిద్ధమవ్వాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు నిర్మాణాత్మక పోషించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులు పోటీ చేయడానికి సిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సమావేశం కార్యవర్గ సభ్యుడు బత్తుల బాబు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా చాడ వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. కరీంనగర్ జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీకి గణనీయమైన చరిత్ర ఉందని, గత అనేక పర్యాయాలు ప్రజా ప్రతినిధులు ఉండి నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేశారన్నారు. నేటికీ అనేక గ్రామాల్లో తాజా మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచులు , వార్డు సభ్యులు



ఉన్నారని, అదే ఒరవడిని కొనసాగించడానికి సిపిఐ శ్రేణులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించే దిశగా ముందుకు సాగాలని అందుకు నాయకులు గ్రామాల్లో ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, వారి సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పరిష్కారం కాని యెడల ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో జరిగిన జాతీయ, రాష్ట్ర పార్టీలు సమావేశాలు నిర్వహించి మహాసభల కార్యక్రమాల నిర్వహణ కోసం నిర్ణయించిందని తెలిపారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు అన్ని శాఖల మహాసభలు జరపాలని, రానున్న ఏప్రిల్‌లో శాఖలు, మే నెలలో మండల మహాసభలు జరపాలని నిర్ణయించిందన్నారు. దానికనుగుణంగా జిల్లా పార్టీ నాయకత్వం అందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి, కొయ్యడ సృజన్ కుమార్, అందె స్వామి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి , సమ్మయ్య, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బత్తుల బాబుతో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులకు యుడిఐడి కార్డులు అందేలా చర్యలు : కలెక్టర్





**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**అర్హులైన దివ్యాంగులకు యుడిఐడి కార్డులు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నా రు.శుక్రవారం సాయ ంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యుడిఐడి కార్డుల జారీపై మార్గదర్శకాలు ,దివ్యంగు ల సమస్యలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు,దివ్యాంగులతో కలిసి ఆ మె సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సదరం సర్టిఫికెట్ కు బదులుగా అర్హులైన ప్రతి దివ్యాంగుడికి యూనిక్ డిసెబిలిటీ ఐడీ(యుడిఐడి) నంబర్‌ను కేటాయించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మార్చి 1,2025 నుండి దివ్యాంగుల పునరావాసం,సాధికారత కోసం డైనమిక్ వెబ్ ఎనేబుల్ సిస్టమ్‌ను రూపొందించిందని తెలిపారు.మీ సేవాకేంద్రాల ద్వారా నూతనంగా యుడిఐడి కార్డులను జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.సదరం సర్టిఫికెట్ ఉన్నవారు,నూతనంగా యుడిఐడి కార్డుల కోసం మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి,నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యుడిఐడి కార్డులు జారీచేస్తారని తెలిపారు.ఈ కార్డులు 21 రకాల వైకల్యం కలిగిన దివ్యాంగులకు అందించడం జరుగుతుందని,స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల ఇంటి చిరునామాకు అందుతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం యుడిఐడి కార్డుల జారీ మార్గదర్శకాలపై సం బంధిత విభాగాల వైద్యులు ప వర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించా రు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,డిఆర్‌డిఒ విజయలక్ష్మి ,ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్,దివ్యాంగులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నోలో వార్షికోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి;** కరీంనగర్ లోని భగత్ నగర్ అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాల వార్షికోత్సవ వేడుకలను స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ మైదానంలో 'ఫ్లిక్కర్' పేరుతో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిలుగా ప్రముఖ గ్రంథకర్త, ఎస్సారార్ విశ్రాంత ప్రిన్సిపాల్ కెప్టెన్ డా.బి.మధుసూధన్ రెడ్డి , అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డిలు హాజరై మాట్లాడారు. అల్ఫోర్స్ తెలంగాణ విద్యారంగానికి తలమానికమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. వారి విద్యావిధానాలు చాలా మార్గదర్శకమని, అభినందనీయమని కొనియాడారు. అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ విద్యాభివృద్ధికి పర్యాయపదంగా మారారని అభివర్ణించారు. విధ్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని, తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విధ్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని, అందులో పాల్గొనడానికి ఎంతగానో ఆసక్తి ఉండాలని తెలిపుతూ వాటి పట్ల దృష్టిసారించాలనికోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ గత 35 సంవత్సరాలుగా తెలంగాణ రాష్టర విద్యారంగానికి విశిష్ట సేవలు అందిస్తూ తలమానికంగా నిలుస్తోందన్నారు. విధ్యార్థులందరినీ ఉత్తమంగా స్థిరపడేలా అత్యుత్తమ శిక్షణనందిస్తున్నామని చెప్పారు. ఇటీవల ప్రకటించిన ప్రతిష్టాత్మక పరీక్ష గేట్ 2025లో అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాల, కళాశాలలో విద్యనభ్యసించిన యస్.హర్షిత్ రెడ్డి ఆల్ ఇండియా 60వ ర్యాంకు సాధించడం గొప్ప విషయమన్నారు. ప్రతి విధ్యార్థి లక్ష్యం వైపు అడుగులు వేయాలని కోరారు. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించి పలు పరీక్షలలో ప్రతిభా పాటవ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. వేడుకల్లో భాగంగా విధ్యార్థులు ప్రదర్శించిన పలు నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేలా కృషి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :**జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడు తూ, క్షయ శిబిరం , ఏన్.సి.డి సర్వే చాలా బాగా జరిగిందని కలెక్టర్ అభినందించారు. గత 2 సంవత్సరాలుగా టీబి కేసులు నమోదు కాని గ్రామాలలో కూడా పర్యటించిటిబి వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో టిబి వ్యాధిగ్రస్తులు లేని పక్షంలో టిబి రహిత గ్రా మాలను ప్రకటించాలని కలెక్టర్ తెలిపారు.క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తించే ందుకు చేపట్టిన సర్వే విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎ న్.సి.డే సర్వే ద్వారా జిల్లాలో గుర్తించిన బిపి, మధుమేహం వ్యాధిగ్రస్తులకు ఏప్రిల్ నెలలో జీవన విధానంలో చేసుకోవాల్సిన మార్పుల పై ఏఎన్ఎం ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.వేసవి కాలంలో ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ఉన్న నేపథ్యంలో ఆర్.బీ.ఎస్.కే బృందాలు అంగన్వాడీ కే ంద్రాలను తనిఖీ చేస్తూ అక్కడి పిల్లల ఎదుగుదలను పరిశీలించాలని క లెక్టర్ సూచించారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుగానే జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వైద్య శాఖ అధికారులు స్థానిక మున్సిపల్ గ్రామపంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నా రు. జిల్లాలోని ఆసుపత్రిలో అందే పాలాటివ్ కేర్ సేవలను అవసరమైన రోగులు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని అ న్నారు.రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల 20 నిమిషాల వ్యవధి లో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని మరింత తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీహబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యశాఖ పరిధిలో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులు స ంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వ రగా ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నా రు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వ్యాపారాలపై సమావేశం

**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్ :** ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పెద్దపల్లిలో అక్రమంగా వ్యాపారాలు చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకునేలా కార్యాచరణ కోసం పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మండపంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బొంకూరి.సురేందర్ సన్ని అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రంగాల కార్మికులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని పలు తీర్మానాలు చేశారు. పెద్దపల్లిలో వ్యాపారాలు నిర్వహించే ఇతర రాష్ట్రాల వారు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రతి వస్తువు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మకం చేయాలని తీర్మానించారు. ప్రతి కొనుగోలుపై తప్పకుండా జీఎస్టీ బిల్లును ఇవ్వాలన్నారు. ఏప్రిల్ 13న మరోసారి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు, కావేటి రాజగోపాల్, మంద భాస్కర్ యాదవ్, గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రామ్మూర్తి, కల్లెపల్లి రవి, కొండ సుధాకర్, సయ్యద్, జమీల్, నరసింహ, బొడ్డుపల్లి రమేష్, సందీపం సుదర్శన్, తబ్రెజ్, తాళ్ళపెల్లి అంజయ్య, అరేపల్లి మానస్ కుమార్, చంద్రగిరి ఉదయ్, మాచర్ల రమేష్ , బొంకూరి హెవన్ కుమార్, కళ్ళేపల్లి విజయ్, కల్లెపల్లి సతీశ్, అలువాల రాజేందర్, వడ్లూరి నాగరాజు, పెండ్యాల సురేందర్, తూముల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## యువత సద్వినియోగం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సబ్సిడీపై రుణాలు అందించేందుకు యువ వికాసం పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. పథకం అమలు పట్ల పెద్దపల్లి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సంబరాలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు,పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి సీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రావణ్, మండల అధ్యక్షులు జడల రాజు, మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి రాజు, ఎన్ఎస్ యుఐ జిల్లా ఉపాధ్యక్షులు పెనుగొండ ప్రణయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు రాకేష్, మహేందర్, సతీష్ పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ సభ్యునికి సాయం

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్ (143 ) ప్రెస్ క్లబ్ సభ్యుడు బండి హరీష్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం వారి కుటుంబాన్ని టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ప్రెస్ క్లబ్ సభ్యులకి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మహమ్మద్ రఫీక్‌మాట్లాడుతూయూనియన్‌సభ్యుడుహరీష్ మాతృమూర్తిమృతిచెందడం బాధాకరమని, యూనియన్ తరపున అతనికి అండగా ఉంటామని,ఆర్థిక సహాయం చేశామన్నారు.జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నర్సయ్య,ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒరగంటి విష్ణు, ప్రచార కార్యదర్శి డెబ్బేట ప్రవీణ్, సోహైల్, రియాజ్ శ్యామ్ మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండితే..కొత్త ఓటరుగా నమోదు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** అర్హులైన 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయ్‌లు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఓటరు నమోదు కార్యక్రమంపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమావేశాన్ని అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయ్‌లు సమావేశం నిర్వహించారు. కొత్త ఓటరు నమోదు కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, 18 సంవత్సరాలు నిండిన వారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, కొత్తగా ఓటరు నమోదు చేసుకోని వారు తప్పుల సవరణ చేసుకునే వారు డబుల్ ఓటరు నమోదు సవరణ చేసేకునే వారు, స్థల మార్పిడి చేసుకొను వారు, చనిపోయిన వారి ఓటు తొలగింపుకు సంబంధించి ఫామ్ 6, ఫామ్ 7 , ఫామ్ 8 ఫారాలు ఉపయోగించాల్సి ఉంటుందని, ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకో వచ్చునని వారు తెలిపారు. ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. డిఆర్‌వో వెంకటేశ్వర్లు, కరీంనగర్ ఆర్డీవో కె.మహేశ్వర్, ఏవో సుధాకర్, కాంగ్రెస్ ప్రతినిధి సిరాజ్ హుస్సేన్, బిఆర్ఎస్ నుంచి సత్తినేని శ్రీనివాస్, బిజెపి నుంచి నాంపల్లి శ్రీనివాస్, సిపిఎం నుంచి మిల్కూరి వాసుదేవరెడ్డి, టిడిపి నుంచి కళ్యాడపు ఆగయ్య, బిఎస్‌పి నుంచి సిరిసిల్ల అంజయ్య పాల్గొన్నారు.

## రెండు మోటారుసైకిళ్లను ఢీకొన్న లారీ.. ఇద్దరు మృతి



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల కేంద్రంలోని కేశవపట్నంలో రెండు మోటారు సైకిళ్లను లారీ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నా యి. శంకరపట్నం మండలం మక్త గ్రామానికి చెందిన షేక్ అజీమ్ (35) కుమారుడు అబ్దుల్ రెహమాన్ (10)తో కలిసి మోటార్ సైకిల్‌పై కేశవపట్నం నుంచి మక్త వెళ్తున్నాడు. మండలంలోని మెట్‌పల్లి గ్రామానికి చెందిన మాందాడి శ్రీనివాస్‌రెడ్డి హరీష్‌తో కలిసి మోటార్ సైకిల్‌పై స్వగ్రామానికి వెళ్తుండగా కేశవపట్నం బస్టాం డు సమీపంలో వరంగల్ నుంచి కరీంనగర్ వెళ్తున్న లారీ ఢీ కొనడంతో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న అజీమ రెహమాన్ అక్కడిక్కడే మృతి చెందగా మాందాడి శ్రీనివాస్ రెడ్డికి కుడి భుజం విరిగి కాలుకు తీవ్ర గాయాలు కాగా హరీష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న కేశవపట్నం ఎస్సై రవి సిబ్బందితో తరలివచ్చి క్షతగాత్రులను 108 వాహనంలో చికిత్స నిమిత్తం హుజురాబాద్ ఆసుపత్రికి తరలించారు. కాగా ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ ఆపకుండా వెళ్తుండడంతో పోలీసులతో పాటు స్థానికులు వెంబడించి తాడికల్ శివారులో పట్టుకున్నారు.

## కార్మికుల అక్రమ అరెస్టులపై ఖండన



**ప్రజాపక్షం/ వేములవాడ:** కార్మికుల సమస్యలను ప్రభుత్వాన్ని తెలియజేయడానికి సన్నద్ధమవుతున్న తరుణంలో శుక్రవారం తెల్లవారుజామున గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఎఐటియుసి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఖండించారు. ఎలాంటి ధర్నా కానీ, బంద్‌కు పిలుపు కానీ లేకున్నా ముందస్తు అరెస్టు చేయడం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకుండా, కార్మికుల శ్రమ దోపిడి చేస్తూ, 3 నెలల గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఇవ్వకుండా వారి కుటుంబాలకు పిడికెడు అన్నం తినకుండా చేసి ఇలాంటి అక్రమ అరెస్టులు చేయడం,ప్రజాపాలన అని చెప్పుకొని తిరిగే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని, వెంటనే కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, అసెంబ్లీ సమావేశాల్లో వీరి సమస్యలు పరిష్కరించే విదంగా జివో లు తీసుకువచ్చి కార్మికులను ఆదుకోవాలని లేని పక్షం లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. వేములవాడలో అరెస్టు చేసిన కార్మికులు దుంద్రపెల్లి రవీందర్, నరేష్, మున్సిపల్ కార్మికుడు అజ్జు లను అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు.

## మత్తు పదార్ధాల నిర్మూలనకు పోరాడాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** భగ త్‌సింగ్ 94వ వర్ధంతి సంధర్బంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కమిటీల ఆద్వర్యంలో డ్రగ్స్, భగత్‌సింగ్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలను కరీంనగర్‌లోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. కరీంనగర్ ప ట్టణంలోని వివిధ పాఠశాలల వి ధ్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సంధర్బంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణలో రోజురోజుకీ యువత మత్తు పధార్ధాలకు అలవాటు పడి వారి జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్న పరిస్థితి ఉంది. ముఖ్యంగా పాఠశాలలో ఉన్న విధ్యార్థులకు మత్తు పధార్ధాలను అలవాటు చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తుందన్నారు. ఈ సంధర్బంగా రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ నిర్మూలనకై పోరాటం చేస్తామని తెలిపారు. భగత్‌సింగ్ అతిచిన్న వయసులోనే స్వాతంత్ర ఉద్యమం కోసం ప్రాణాలు త్యాగం చేశారని, ఇలాంటి మహనీయుల స్పూర్తితో భవిష్యత్తులో విధ్యార్థులకు యువకులకు అండగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఉంటూ మత్తు పధార్ధాల నిర్మూలనకై పోరాటాలు అవగాహన సదస్సులు భవిష్యత్తులో పెడతామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షుడువినయ్‌సాగర్, సహాయ కార్యదర్శి ఇసాక్, నాయకులు అజయ్, రాకేష్, అక్షయ్, సందేశ్ ఉన్నారు.

## రైళ్ల నిలుపుదలకు వినతి

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం రైల్వేస్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలని, ఫ్లైఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని ద.మ.రై. జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేసినట్లు బిజెపి రామగుండం నియోజకవర్గం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి తెలిపారు. రామగుండం రైల్వేస్టేషన్ సందర్శనకు వచ్చిన జీఎంకు స్థానిక సమస్యల గురించి వివరించారు. పెద్దంపేట, కుందనపల్లి, కన్నాల రైల్వేగేట్ల వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని, ఉదయం 8 గంటలకు రామగుండం నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లను రామగుండంలో నిలుపుదల చేయాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా తిరుపతి, షిరిడిలకు ప్రత్యేక రైళ్ల సౌకర్యం కల్పించాలని జీఎంను కోరినట్లు సంధ్యారాణి తెలిపారు.

## వేసవి కాలంలో చలివేంద్రాలు

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** వేసవి కాలం మొదలవ్వడంతో జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్ గ్రామ సభలో గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరగా ధరూర్ గ్రామానికి చెందిన తుమ్మల గంగారాం అడ్వకేట్, ఎస్.సీ, ఎస్.టీ డిస్ట్రిక్ట్ లెవల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తానని చెప్పి శుక్రవారం రోజున ధరూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో, బస్ స్టాండ్ దగ్గర రెండు రెండు చలివేంద్రాలు ఏర్పాటు చేయగా జగిత్యాల అర్బన్ ఎం.పి.ఓ వాసవి చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధరూర్ గ్రామ కార్యదర్శి అజయ్ కుమార్, తుమ్మల గంగారాం, గ్రామ పంచాయతీ సిబ్బంది ఖజా ముబాషీర్, పోచమ్మల మల్లికార్జున్, పన కంటి శ్రీనివాస్, శ్యామ్ రావు, బాలె శ్రీనివాస్, అబ్దుల్ అలీ సాబ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా వంశీకృష్ణ

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా బదిలీపై వచ్చిన జి.వంశీకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ప్రధానంగా మాదక ద్రవ్యాలు, అసాంఘిక కార్యక్రమాలు, జూదం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అదే విధంగా యువత మాదక ద్రవ్యాలకు అలవాటు కాకుండా తల్లిదండ్రులు గమనించాలని కోరారు. మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలు వాడిన, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఇక్కడ ఇది వరకు పనిచేసిన ఎస్సై నరేందర్‌రెడ్డిని కరీంనగర్ కమిషనరేట్‌కు అటాచ్ చేశారు.

## రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షుడిగా తాళ్లపల్లి భాస్కర్

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం కొత్త కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా తాళ్లపల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లిసుజాత,ఉపాధ్యక్షుడిగా బోయిన చంద్రయ్య, కోశాధికారిగా రావుల మనోహర్ ప్రచార కార్యదర్శిగా జువ్వాజి రాములు ఎన్నికయ్యారు. ఈ సంధర్బంగా జరిగిన సమావేశంలో దేశిని జ్యోతి, మోరె మనమ్మ, గాజుల కమల, పీచు అరుణ, ఒంటెల రజిత, గట్టు మధు, ఇనుకొండ పాపయ్య, హరీష్, దోనపాటి రజిత, అందె బుచ్చి రాజమ్మ, కాటం నరసయ్య, తదితరులున్నారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గానికి సంఘం సభ్యుల శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కర్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల సంక్షేమానికి పాటుపడతానన్నారు. నూతన కార్యవర్గానికి సంఘ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వంట సామాగ్రి అందజేత

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండలం గుమ్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఇటీవల కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంటసామాగ్రి పాడైందని పాఠశాల యాజమాన్య కమిటీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ చొప్పదండి తహసీల్దార్ నవీన్‌కుమార్‌కు అవసరమైన సామాగ్రి అందించాలని సూచించారు.ఆయన స్వంతంగా ఇరవై వేల రూపాయల వంటసామాగ్రిని పాఠశాలకు ఆందజేశారు. చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ఆకుల సతీష్ ఉన్నారు.

## నృసింహుడి హుండీ ఆదాయం రూ.66 లక్షలు

**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం హుండీల లెక్కింపు జరిపారు. గత 81 రోజులకు గాను నిర్వహించిన ఈ లెక్కింపు ద్వారా రూ.66,02,628 నగదు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు. అదే విధంగా 59 గ్రాముల మిశ్రమ బంగారం, 8 కిలోల 400 గ్రాముల మిశ్రమ వెండి, 37 విదేశీ నోట్లు వచ్చినట్లు చెప్పారు.దేవాదాయ శాఖ కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ నాయిని సుప్రియ, ఆలయ పాలకమండలి అధ్యక్షుడు జక్కు రవీందర్, ధర్మకర్తలు ఎదులాపురం మహేందర్, బాదినేని వెంకటేష్, బొల్లారాపు పోచయ్య, గుడ్ల రవీందర్, కొముురెల్లి పవన్, మందుల మల్లేష్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికుమార్, స్తంభంకాడి గణేష్, సంబేట తిరుపతి, వొజ్జల సౌజన్య, అవ్వ సుధాకర్, ఎక్స్ ఆఫీషియో సభ్యులు శ్రీనివాసచార్య, సూపరిండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, స్వచ్ఛంద సేవా సంస్థలసభ్యులు,అర్చకులుసిబ్బందిఉన్నారు.

## యువతలోని నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యం

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** యువతలోని నైపుణ్యాలను వెలికితీయడమే క్రీడల ముఖ్య లక్ష్యం అని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. భగత్‌సింగ్ స్మారక విద్యార్థి, యువజనోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో డిఐఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన మట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉండేందుకు ఇట్టి క్రీడాపోటీలను నిర్వహిస్తునట్లు తెలిపారు. ఒక వైపు విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలు చేస్తునే మరో వైపు వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తూన్నామని, ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలని కోరారు. ప్రస్తుతం చాలా మంది విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు అలవాటుపడి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసుకునికుటుంబాలకు భారం అవుతున్నారని, అలాంటి మాదక ద్రవ్యాల వినియోగానికి, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని, ఈ సమస్యకు శాశ్వతపరిష్కారం దిశగా ప్రభుత్వం చట్టాలను అమలు చేయాలని సూచించారు. అవగాహన కోసం ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపాట్టాలని, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు అందరు కలసికట్టుగా పోరాటం సాగిస్తే డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మర్చడం సాధ్యమవుదన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలుమహేష్,మల్లారపు అరుణ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, నాయకులు దినాకర్, వినయ్, రాభిన్సన్,కిరణ్, రాహుల్, వర్షిత్, బన్నిపాల్గోన్నారు.

## టిఆర్‌టిఎఫ్ ప్రధాన కార్యదర్శిగా మెరుగు రమేష్

**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి మండల పిఆర్‌టిఎఫ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గజభీంకార్ గోవర్ధన్ ఆద్వర్యంలో శుక్రవారం ధర్మపురి పట్టణంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. గోవర్ధన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలు పరిష్కారంకోసంపెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మెరుగు రమేష్‌ను రాష్ట్ర బాద్యులు దాసరి భీమన్న, మండల అద్యక్షుడు బండారి సతీష్, సాధు శ్రీకాంత్ తదితరులు అభినందించారు.

# టెన్త్ పరీక్ష తొలిరోజు 99.87%



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు రామగిరి మండలం లోని వాణి హై స్కూల్ పదవ తరగతి పరీక్ష సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 7 వేల 388 మంది విద్యార్థులు హాజరు కానుండగా 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. జిల్లాలో మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్ష జరిగిందని, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 సెంటర్లను, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను, జిల్లా విద్యా శాఖ అధికారి 6 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. మొదటిరోజు పరీక్షకు 7388 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7379 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.87% హాజరు శాతం ఉందని అన్నారు. అదనపు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల ఆదాయం రూ.53.48 లక్షలు

**ప్రజాపక్షం/ధర్మపురి:** ప్రసిద్ధ పుణ్య క్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీలక్ష్మి నృసింహస్వామి దేవస్థానం ఆద్వర్యంలో ఈ నెల 10 నుంచి 13 రోజుల పాటు నిర్వహిస్తున్న స్వామి వారల వార్షిక బ్రహ్మోత్సవాల ద్వారా రూ.53 లక్షల 48 వేల ముప్పై ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.23,28,707వివిధ టిక్కెట్ల ద్వారా, రూ.23,92,835 ప్రసాదాల విక్రయాల ద్వారా, అన్నదానంవిరాళాలుగా రూ.6,26,48 8 మొత్తంగా 53 లక్షల 48 వేల ముప్పై రూపాయల ఆదాయం దేవస్థానంకు సమకూరినట్లుఈవో శ్రీనివాస్ తెలిపారు. ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి దేవస్థానంలోని అద్దాల మండపంలోకి రూ.90వేలవిలువగల కర్రతో తయా రు చేయించిన ఊయల (తొట్ల)ను దాతలు అందజేశారు. ఊయలకు అవసరమైన కర్రను జగిత్యాల జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్ అందజేయగా తయారీ ఖర్చులను కరీంనగర్‌కు చెందిన తొడుపునూరి శ్రీనివాస్ సమకూర్చారు.

# గ్రామసభలో కొలిక్కిరాని సిసి రోడ్డు

**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం అంబాలపూర్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణంపై నిర్వహించిన గ్రామసభలో సమస్య కొలిక్కి రాలేదు. శంకరపట్నం మండలం అంబాలపూర్ గ్రామంలో రూ.10 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ నుంచి బైపాస్ రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మాణం పనులను మాజీ జడ్పీటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ చేపడుతున్నారు. తుది దశకు చేరుకున్న నిర్మాణం పనులను గురువారం వడ్లకొండ చంద్రయ్య కుటుంబం అడ్డుకున్న విషయం తెలిసిందే. దీంతో గ్రామసభ నిర్వహించాలని తహసీల్దార్ ఆదేశంతో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో సిసి రోడ్డు చివరి దశలో ఉన్న నిర్మాణం పనులను నిలిపివేయొద్దని అధికారులతో పాటు గ్రామస్తులు సూచించినప్పటికీ చంద్రయ్య కొడుకు వెంకటేష్‌తో పాటు కుటుంబ సభ్యులు అభ్యంతరం చెప్పారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వ భూమి ఉన్నట్లు తేలిందని తహసీల్దార్ భాస్కర్ పేర్కొన్నారు. రిపోర్టు ఆధారంగా సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపడతామని తహసీల్దార్ భాస్కర్ స్పష్టం చేశారు. కాగా కొంతమంది గ్రామస్తులు నిలిచిపోయిన సిసి రోడ్డు పనులను చేపట్టేందుకు సంఘటన స్థలానికి వెళ్లారు.సదరు రైతు కుటుంబం వివాదం చేయడంతో అక్కడి పనులు ఆపి మరోవైపు ఉన్న సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. అందరూ సహకరించాలన్నారు.

# ఎస్‌పిని కలిసిన జర్నలిస్టు సంఘం



**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ గీత సాహెబ్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం హెచ్143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, టెంజు అధ్యక్షులు యిరుకుల ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ జి సాహెబ్ కు శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి ఘన ంగా సన్మానించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో జర్నలిస్టులకు పోలీసులకు అవినాభావ సంబంధం ఉంటుందని అన్నారు. ప్రజా సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల పలు సమస్యల తో పాటు వివిధ అంశాలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి సామల్ల గట్టుతోపాటు వివిధ ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల తనిఖీ

**ప్రజాపక్షం / రుద్రంగి:** రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి సిహెచ్ జనార్ధన్ రావు శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించి అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా వారి మేధస్సును పెంచేలా సర్వతో ముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్. రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు కే. సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నియామక పత్రాలు అందజేత

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** సిరిసిల్ల మున్సిపాలిటీలో ప్రజారోగ్య విభాగంలో పని చేసి మరణించిన వారి వారసులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ప్రజారోగ్య విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులు నిర్వర్తించిన సిరిగిరి నర్సింహులు అనే ఉద్యోగి అనారోగ్య కారణాలతో 2020 సంవత్సరంలో మరణించగా, వారి కుమారుడు సిరిగిరి రాజుకు ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. అలాగే అదే విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులు నిర్వర్తించిన నగునూరి నాంపల్లి అనారోగ్య కారణాలతో 2023 సంవత్సరంలో మరణించగా అతని భార్య నగునూరి లత కు ఉద్యోగ నియామక పత్రం కలెక్టర్ అందజేశారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ఇఫ్తార్ విందు

**ప్రజా పక్షం/పెద్దపల్లి టౌన్:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో పవిత్ర రంజాన్ మాస ఉపవాసాల సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇఫ్తార్ విందు కేవలం ఒక ఉపవాస విరమణ కార్యక్రమం మాత్రమే కాదు, ఇది మత సామరస్యానికి, సామాజిక ఐక్యతకు ప్రతీక. మనం మత, భాష, జాతి భేదాలను మర్చిపోయి ఒక్కటిగా ఉండాలి. కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, సమద్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న 'పోషన్ మేళా'

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు మండల కేంద్రంలో పోషన్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ సూక్ష్మ పోషకాలలో భాగం అయిన అయోడిన్ లోపం ద్వారా యుక్తవయస్సు మహిళల్లో థైరాయిడ్, గాయిటర్ వంటి రుగ్మతలు వస్తాయని, పిల్లల్లో మంద బుద్ధి, శారీరక ఎదుగుదల లోపిస్తుందని, నివారణ కోసం అయోడిన్ ఉన్న ఆహార పదార్థాలు, పాలు, పాల పదర్థాలు, అయోడైజ్డ్ ఉప్పు, చేపలు, రొయ్యలు, కూరగాయల వంటి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.ఆటల పోటీలు, క్విజ్ నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు, మహిళలకు బహుమతులు అందించారు. సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ రాజశేఖర్, మండల కో ఆర్డినేటర్లు రమ్య, బాబు,తిరుపతి, లక్ష్మ ణ్, సంగీత, అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, మహిళ సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## 24న అసెంబ్లీ ముట్టడి



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్:** జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీ పూర్‌లో రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం రైతులు, రైతు ఐక్యవేదిక నాయకులు నిరసన వ్యక్తం చేశారు. రైతు భరోసా, రుణ మాఫీ అందని రైతులకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు ఐక్యవేదిక నాయకులు, రైతులు మాట్లాడుతూ....రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదని, రైతు రుణమాఫీ ఐనట్టు అబద్ధపు ప్రచారాలు జరుగుతున్నాయని, జగిత్యాల జి ల్లాలోని రైతులకు 60 శాతం మాత్రమే రుణ మాఫీ అయిందని, ఇంకా 40% మందికి రుణమాఫీ కావాల్సి ఉందన్నారు. రైతు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు, లక్ష్మీ పూర్ గ్రామ రైతు లు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి భారీ స్పందన

**ప్రజాపక్షం / హుజురాబాద్:** ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ శ్రీకర్ మోడెపు (ఎండి, జనరల్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్) అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పురపాలక సంఘం కమిషనర్ కేంసారపు సమ్మయ్య, శ్రీరామ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శ్రీ రామ ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన వచ్చింది. మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, శ్రీరామ ఆసుపత్రి యాజమాన్యం నంబి భరణి కుమార్, ముస్కె శ్రీనివాస్, పూరి, ఆసుపత్రి సిబ్బంది సతీష్, తిరుపతి, సునీత, ఐశ్వర్య, అంజలి, శిరీష, సంధ్య, దీపిక తదితరులు ఉన్నారు.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

ప్రజాపక్షం/బోధన్:పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం, మండలంతో పాటు సాలూర మండలంతో కలుపుకొని 13 సెంటర్లలో 3168 విద్యార్థినీ విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనుండగా మొదటి రోజు పరీక్షకు ఆరుగురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయ్యారని బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య తెలిపారు.

మోర్తాడ్:నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలో జరిగిన పదో తరగతి పరీక్షలలో మొదటి రోజు శుక్రవారం జరిగిన పరీక్షలు అన్నీ సెంటర్లలో విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాశారని మోర్తాడ్ మండల విద్యాశాఖ అధికారి సమ్మిరెడ్డి తెలిపారు. శుక్రవారం జరిగిన పదో తరగతి పరీక్షలలో మోర్తాడ్ మండలంలోని 348మంది విద్యార్థులకు గాను 348మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ సమ్మిరెడ్డి తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాలలోఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా పరీక్ష రాయడం జరిగిందన్నారు.



నిజాంసాగర్:10వ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభం కాగా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాశారు. నిజాంసాగర్ మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 149 మంది విద్యార్థులకు గాను పూర్తిస్థాయిలో 149 మంది విద్యార్థులు హాజరయ్యారు. అదేవిధంగా తెలంగాణ మోడల్ స్కూల్‌లో 189 మందికి గాను 189 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని విద్యాశాఖ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.




బాన్సువాడ :బాన్సువాడ మండలంలో పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమవగా, ఏర్పాటు చేసిన ఐదు పరీక్షా కేంద్రాలలో 1105 మంది విద్యార్థులకు గాను 1102 మంది విద్యార్థులు హాజరవగా, ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్టు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు.

మందమర్రి :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలో ఐదు పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. మందమర్రి టౌన్‌లో మూడు పరీక్షా కేంద్రాలు, రామకృష్ణాపూర్‌లో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండల విద్యాశాఖ అధికారి దత్తమూర్తి వివరాలు వెల్లడిస్తూ... మొత్తం 913 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఇందులో మందమర్రి కార్మెల్ స్కూల్‌లో 213 మంది, సింగరేణి పాఠశాలలో 213 మంది, తవక్కల్ పాఠశాలలో 196 మంది, రామకృష్ణాపూర్ అల్ఫోన్సా పాఠశాలలో 150 మంది, తవక్కల్ పాఠశాలలో 141 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు. ప్రతి కేంద్రంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్టు మందమర్రి ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు. పరీక్షల సమయంలో బయటి వ్యక్తులు పాఠశాల పరిసరాల్లోకి రాకూడదని, అందుకోసం 144 సెక్షన్ అమల్లో ఉంచినట్టు వెల్లడించారు. ఉదయమే అన్ని పరీక్షా కేంద్రాలను సందర్శించడం జరిగిందని, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని ఎస్ఐ రాజశేఖర్ పేర్కొన్నారు.



నిర్మల్ రూరల్ :నిర్మల్ జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.నేటి నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి.ఉదయం 9.30 నుండి 12.30 వరకు పరీక్ష కొనసాగనుంది.నిమిషం నిబంధన ఎత్తివేతతో ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు సైతం విద్యార్థులను పరీక్ష కేంద్రానికి అనుమతించారు.జిల్లాలో మొత్తం 47 పరీక్ష



కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఇందులో ప్రభుత్వ పరీక్ష కేంద్రాలు 37 ప్రైవేట్ పరీక్ష కేంద్రాలు ః 10 ఉన్నాయి.పరీక్షల నిర్వహణ కోసం 523 మంది సిబ్బంది నియమించారు.పరీక్షలు జరుగుతున్న సమయంలో పరిసరాలలో ఉన్న జిరాక్స్ సెంటర్ల మూసి వేయాలని కలెక్టర్ ఆదేశించారు.పరీక్ష సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది.మొదటి రోజు ప్రథమ భాష పరీక్ష కు 9122 మందికి గాను 9115 మంది హాజరు అయినారని,7గురు గైర్హాజరు అయినారని జిల్లా విద్యాశాఖాధికారి పి.రామారావు తెలిపారు.ఆయన శుక్రవారం రోజు కలెక్టర్ తో కలిసి రవి ఉన్నత పాఠశాల,సోన్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలు,స్వయంగా వశిష్ట పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

ఖానాపూర్ :ఖానాపూర్ పట్టణంలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి.పరీక్షకుమొదటి రోజు కావడంతో విద్యార్థులు అరగంట ముందుగానే ఆయా పరిష కే ంద్రాలకు చేరుకున్నారు.ఖానాపూర్ పట్టణంలో ప్రభుత్వ




ఉ న్నత పాఠశాల,ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశా ల,ప్రభుత్వ బాయ్స్ ఆశ్రమ పాఠశాల లలో 10వ తరగతి ప రీక్ష సెంటర్లను నిర్వహించారు.ఇందులో మూడు పరీక్ష కే ంద్రాలకు కలిపి బాలురు 290,బాలికలు 292 హాజరయ్యారని మొత్తం 582 కు ఏ ఒక్కరు కూడా గైహాజరు కాలేద ని,అందరు పరీక్ష కేంద్రంలలో పూర్తి హాజరయ్యార ని,మొదటి రోజు పరీక్ష సజావుగా సాగిందని ఎంఈఓ ప్రే మ్ కుమార్ తెలిపారు.పోలీసులు ఇట్టి పీరక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

మొదటి రోజు పది పరీక్షలు ప్రశాంతం

ఎడపల్లి:నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా కొనసాగాయి. ఈ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మొదటి రోజు జరిగిన తెలుగు పరీక్షలో ఎడపల్లి మండల కేంద్రంలో ఉన్న తెలుగు మీడియం ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 126మంది విద్యార్థినీ విద్యార్థులకు గాను 124పరీక్షలకు హాజరు కాగా ఇద్దరు, జాన్కంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రలో 124మంది కి గాను 123మంది పరీక్షలకు హాజరు కాగా ఒకరు గైర్హాజరు అయ్యారని ఎడపల్లి ఎంఈఓ శివలింగ్ గాళప్ప తెలిపారు. ఎడపల్లి ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 130మంది విద్యార్థులకు గాను 130మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరా ప్రాంతాల్లో 144సెక్షన్ అమల్లో ఉందని ఎంఈఓ తెలిపారు.

## త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

### సొసైటీ ఛైర్మన్ పోల మల్కారెడ్డి




**ప్రజాపక్షం/ఎడపల్లి:**వరికోతలు ప్రారంభమైన దృష్ట్యా మండలంలో సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ప్రారంభం చేస్తామని నిజామాబాద్ జిల్లా ఎడపల్లి సొసైటీ ఛైర్మన్ పోలా మల్కారెడ్డి అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో శుక్రవారం విండో అధ్యక్షుడు పోల మల్కారెడ్డి అధ్యక్షతన సింగిల్ విండో మహాజన సభ ను నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు రైతులు పలు సమస్యలను సభలో లేవనెత్తారు. మండలంలో వరి కోతలు ప్రారంభమయ్యాయని కావున సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు కోరారు. ఇందుకు స్పందించిన అధ్యక్షులు పోల మల్కారెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని కుర్నాపల్లి, ఠాణాకలాన్, ఎడపల్లి గ్రామాలలో సోమవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రతీ సీజన్‌లో రైతులు విక్రయించిన ధాన్యంలో క్వింటా నుంచి రెండు క్వింటాళ్ల తూకంలో కోత విధిస్తున్నారని, కావున ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధర్మకాంటాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. ధర్మారం, వడ్డేపల్లి గ్రామాల రైతులకు ప్రతీ సీజన్‌లో ఎరువుల కొరత ఏర్పడుతుందని, కావున ఈ రెండు గ్రామాలకు కలిపి సింగిల్ విండో పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న నూతన రైతులకు సభ్యత్వం కల్పించాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేయగా స్పందించిన అధ్యక్షులు మల్కారెడ్డి సింగిల్ విండోలో పంట రుణాలు తీసుకుంటేనే నూతన రైతులకు సభ్యత్వం కల్పిస్తామన్నారు. ఈ విషయం గ్రామాలలో ప్రచారం ఏసి నూతన సభ్యులను చేర్చుకుంటామని తెలిపారు. రైతులంతా సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.అంతకుముందు సొసైటీ కార్యదర్శి రాజారాం జమా ఖర్చుల లెక్కలను సంఘ సభ్యులకు, రైతులకు చదివి విన్పించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ది రామేశ్వర్, సహకార సంఘం ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, డైరెక్టర్లు సుమన్, కార్యదర్శి , సిబ్బంది సహకార సంఘం పాలకవర్గం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :**పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడికి అప్పగించినట్లు ఈస్‌గాం ఎస్ఐ మహేందర్ తెలిపారు. కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన నికూరె నాగేందర్ తన సెల్‌ఫోన్‌ను ఈస్‌గాం పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకుని ఫిర్యాదు చేయడంతో పోలీసులు సిఇఐఆర్ పోర్టర్ ద్వారా ట్రేస్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం అప్పగించడం జరిగిందని తెలిపారు. మొబైల్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీంను ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ పోగొట్టుకున్న, చోరికి గురైన ఫోన్లు త్వరితగతిన పట్టుకోవడానికి సిఇఐఆర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సెల్‌ఫోన్ పోయినా, దొంగిలించబడినా త్వరగా స్పందించి సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసినట్లయితే మొబైల్ ట్రేస్ కావడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ మేరకు బాధితుడు నికూరె నాగేందర్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## అడవుల సంరక్షణపై ప్రత్యేక అవగాహన

**ప్రజాపక్షం/సారంగాపూర్ :**మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సారంగాపూర్ మండలంలోని అడవుల సంరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.స్వర్ణ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అలాగే అడెల్లి అటవీ ప్రాంతంలో ఉపాధి హామీ కూలీలకు అడవుల ప్రాముఖ్యత,వన్యప్రాణాల రక్షణ, అటవీ నిప్పు వల్ల కలుగు పరిణామాలు,జీవవైవిధ్యం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ అధికారిణులు స్వప్న, వెన్నెల,సుజాత పాల్గొని,ప్రజలకు అడవుల సంరక్షణలో వారి పాత్ర ఎంత కీలకమో వివరించారు.అడవుల పరిరక్షణతో పర్యావరణ సమతుల్యత కాపాడడంతో పాటు వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమవుతుందని చెప్పా రు.

## వేతనాలు చెల్లించాలని ఎంపిఓకు జిపి కార్మికుల వినతి



**ప్రజాపక్షం/ఎడపల్లి:**గ్రామ పంచాయితీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల జిపి కార్మికులు ఎంపిఓ మన్మోహన్ శాస్త్రీ కి శుక్రవారం వినతి పత్రాన్ని అందచేశారు. కార్మికులు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమకు రావాల్సిన వేతనాలను చెల్లించకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తమ సమస్యలను పరిష్కరించని ఏడల ఈ నెల 24న ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకుడు జంగం గంగాధర్, మండల అధ్యక్షురాలు జె.పద్మ, కార్యదర్శి కుంట సంతోష్, కమిటీ సభ్యులు ప్రవీణ్, మల్లమ్మ, కె.లక్ష్మి, పోశెట్టి, బి.పెద్ద రాజు తదితరులు పాల్గొన్నారు.

## 619 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు




**ప్రజాపక్షం/జన్నారం :**తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా జన్నారం మండలంలో మూడు పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. మండలంలోని పరీక్షా కేంద్రాలను కె. చౌదరి నేతృత్వంలోని స్పీడ్ ఫ్లైయింగ్ బృందం స్థానిక ఎంఆర్ఓ రాజా మనోహర్ రెడ్డి, ఎంఇఓ విజయ్ కుమార్, ఎస్ఐ రాజవర్ధన్ లతో కలిసి తనిఖీ చేసింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మొత్తం 619 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇందులో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) కేంద్రంలో 190 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) కేంద్రంలో 199 మంది, రాఘవేంద్ర లిటిల్ హ్యాండ్స్ స్కూల్‌లో 230 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు అధికారులు తెలిపారు. ప్రతి కేంద్రంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్టు జన్నారం ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు. పరీక్షల సమయంలో బయటి వ్యక్తులు పాఠశాల పరిసరాల్లోకి రాకూడదని, 144 సెక్షన్‌ను అమల్లో ఉంచినట్టు పేర్కొన్నారు. ఉదయమే అన్ని పరీక్షా కేంద్రాలను సందర్శించామని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## డిగ్రీ పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలని వినతిపత్రం



**ప్రజాపక్షం/ జన్నారం :**జన్నారం మండల కేంద్రంలో డిగ్రీ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం డిప్యూటి తహసిల్దార్ రామ్మోహన్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర నాయకుడు మనీష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో డిగ్రీ పరీక్షా కేంద్రం లేకపోవడంతో చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువును మానేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం డిగ్రీ పరీక్షా కేంద్రం లక్షెట్టిపేటలో ఉండడంతో, విద్యార్థులకు ప్రయాణ భా రంగా మారిందని, బస్సుల్లో తీవ్ర రద్దీ కారణంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. జన్నారం పరిసర గ్రామాల్లో అధికంగా పేద విద్యార్థులే ఉన్నారని, వారు పరీక్షల కోసం అంతదూరం ప్రయాణించలేక ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జన్నారం మండల కేంద్రంలో డిగ్రీ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ విద్యార్థులు గట్టు వైష్ణవి, షహనా, నవత, ఆర్య, అఖిల, ప్రత్యూష, స ంఘవి, కావ్యాంజలి, హారిక, పద్మ తదితరులు పాల్గొన్నా రు.

## సమస్యల పరిష్కారానికి 24న చలో హైదరాబాద్



**ప్రజాపక్షం/ఎడపల్లి:**మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు డిమాండ్ల పరిష్కరానికై ఈ నెల 24న సిఐటియు ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ లక్ష్మి తెలిపారు. ఈ నెల 24న సోమవారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వడ్డించబోమని ముందస్తుగా అధికారులకు సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎడపల్లి మండల విద్యాశాఖ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందచేశారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు అధికారులు, కార్మికులకు సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా సిహెచ్ లక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఎనిమిది నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న గుడ్ల బిల్లులు, మూడు నెలల బకాయి వేతనాలను మంజూరు చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, నెలకు పది వేల రూపాయల వేతనాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చాలా మంది కార్మికులకు గ్యాస్ సిలెండర్ లేక ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రతి ఒక మధ్యాహ్నం భోజన కార్మికులకు నెలకు పది వేల వేతనాన్ని మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఎడపల్లి మండల అధ్యక్షురాలు దేరడి లక్ష్మి, సావిత్రి, స్వప్న, ఆశా తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై దృష్టి సారించాలి: సిపిసాయి చైతన్య



**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ కమీషనరేట్ పరిధిలోని ఎడపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పోతరాజు సాయి చైతన్య తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో నిర్మాణం పూర్తైన భవనాన్ని నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసి త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని సూచించారు. ఇటీవల ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బలైన వడ్డేపల్లి గ్రామానికి చెందిన యువకుడిలా ఎవరూ బలికావద్దని, రాబోయే రోజుల్లో ఐపీఎల్ క్రికెట్ ఉన్నందున ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై పోలీసులు దృష్టి సారించాలని, ఎలాంటి సమాచారం అందిన వెంటనే స్పందించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. కానిస్టేబుల్లకు మండలంలో తమకు కేటాయించిన గ్రామాల్లో విధిగా సమాచారం సేకరించాలని, ప్రతీ ఒక్కరితో మమేకం కావాలన్నారు. దేశ వ్యాప్తంగా ప్రవేశ పెట్టిన నూతన చట్టాల అమలు జరిగేలా చూడాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హోల్స్‌గా గుర్తించి, నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. ఆయన వెంట బోధన్‌ఎసిపి , సిఐ విజయ్ బాబు, పోలీస్ స్టేషన్ ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్ష

**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ పట్టణనికి చెందిన పద్మ అనే మహిళని బైండోవర్ ఉల్లాగాంచినందకు జైలుకు పంపినట్లు ఎక్సైజ్ సిఐ రంగస్వామి తెలిపారు.ఖానాపూర్ పట్టణంలో శ్రీరామ్ సాగర్ కాలనీకి చెందిన మహిళా గతంలో నాటుసారాయి విక్రయిస్తు పట్టుబడగా ఆమె పై కేసు నమోదు చేసి ఖానాపూర్ మండల్ తహసీల్దార్ ముందు 2 లక్షల రూపాయలు జరిమానా లేదా 2 సంవత్సరా కాలానికి జైలు శిక్షకి బైండోవర్ చేశామని.ఆమె బైండవర్ ఉల్లాగేంచి మళ్ళీ నాటుసారా అమ్ముతు పట్టుబడినది అని.ఆమె పై కేసు నమోదు చేసి ఖానాపూర్ తహసీల్దార్ సుజాత ముందు రిమాండ్ కు పంపమని,ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జైలు కి పంపినట్లు ఎక్సైజ్ ఎస్ఐఅభిషేకర్ తెలిపారు.నాటుసారాయి తయారు చేసిన,అమ్మిన,రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని తెలిపారు.వీరితో పాటు సిబ్బంది సాయి,రాజేందర్,రవళి పాల్గొన్నారు.

## అటవీ శాఖ సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :**కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో గల ఖానాపూర్ మండలంలోని అటవీ శాఖ కార్యాలయం లో ప్రపంచ అటవీ శాఖ దినోత్సవం సందర్భంగా అటవీశాఖ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఖానాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న అటవీ సిబ్బందికి అటవీ సంరక్షణ అధికారి ఆదేశాల మేరకు నిపుణులైన వైద్యులచే సుమారు 50 మంది అటవీ సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు చేశారు.ఫారెస్ట్ సిబ్బంది అటవీలో తిరుగుతూ నడుస్తుంటారని వారికి అన్ని ఆరోగ్య సంబంధించిన సమస్యల ట్రీట్ మెంట్ కొరకు వైద్య శిబిరాన్నీ నిర్వహించామని ఖానాపూర్ ఎఫ్ఆర్ఓ కిరణ్ అన్నారు.తాను మాట్లాడుతూ అడివి ప్రాంతాలు ఒక్కొక్క ప్రదేశాల్లో ఒక్క విధంగా ఉంటాయని,సిబ్బంది ఎండకు, వానకు,చలికి అనే తేడా లేకుండా పని చేస్తారు.అలాంటి వారికి అటవీ సంరక్షణ అధికారుల ఆదేశాల మేరకు ఈ వైద్య శిబిరం నిర్వహించామని,వైద్యులతో పరీక్షలు చేయించామని అన్నారు.ఈ వైద్య పరీక్షలు చేయించామని అన్నారు.ఈ వైద్య పరీక్షల వలన అడవి శాఖ సిబ్బంది ఆరోగ్య పరిస్థితి ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుందని,అలాంటి వారి ఆరోగ్యం జాగ్రత్తగా ఉండాలి అని సూచనలు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది,ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

## 'కంటి వెలుగు' ఉచిత సేవలు

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :**కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటీ అండగా నిలుస్తోందని, సొసైటీ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ కొత్తపల్లి అనిత సూచించారు. ప్రతి మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ఆపరేషన్లకు ఎంపికైన 11 మందిని బెల్లంపల్లి లయన్స్ కంటి ఆస్పత్రికి క్యాటరాక్ట్ ఆపరేషన్ల నిమిత్తం పంపించామని తెలిపారు. రోగులకు రవాణా, భోజన సదుపాయాలు కల్పించిన అనంతరం డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ వారితో మాట్లాడారు. తొమ్మిదేళ్లుగా తమ సొసైటీ ద్వారా వేల మందికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ అవకాశం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధి పొందిన వారు మరికొందరిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య శిబిరం ఇంచార్జ్ గోపి, కిమ్స్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/తిర్యాణి :**మహిళలు, విద్యార్థినులు హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలకు గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ఆసిఫాబాద్ షి టీం ఇంచార్జ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు, అదనపు ఎస్పి ప్రభాకర్ రావు పర్యవేక్షణలో తిర్యాణి ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం షి టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మహిళల భద్రత కోసం షి టీం, భరోసా టీం నిరంతరం పని చేస్తోందని, అత్యవసర సమయంలో 8712670564 (షీ టీం), 8712670561 (భరోసా సెంటర్) లేదా డయల్ 100 కు సంప్రదించాలని సూచించారు. భరోసా టీం ఇన్చార్జ్ ఎస్ఐ తిరుమల, మహిళా ఎస్సై శిరీష మాట్లాడుతూ, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి ఎఎస్ఐ , షి టీం సభ్యులు ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్‌ల పంపిణీ

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లోని కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని మాజీ మంత్రి, ఎంఎల్ఏ వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న కారణంగా నియోజకవర్గంలో ఈ దఫా కొత్తగా మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్‌లను ఆయా గ్రామాలకు పంపించి ఆ గ్రామ పంచాయతీ సెక్రెటరీల ద్వారా నేరుగా వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ అధికారికి ఎంఎల్ఏ సూచించారు. లెటర్ ద్వారా డివిజన్ అదికారికి చెక్‌ల పంపిణీ చేయాలనిఎంఎల్ఏసూచించారు.

## పారిశుద్ధ్య పనులు వేగవంతం



**ప్రజపక్షం/జన్నారం** :మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించామని, వేసవి తాగునీటి సమస్యను సమర్థంగా ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు తెలిపారు. శుక్రవారం జన్నారం, పోనకల్, దేవునిగూడెం గ్రామాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామపంచాయతీల్లో పూర్తిస్థాయి బిల్లులు వసూలు చేయడంతో పాటు అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపిపిఒ ఉమర్ మార్ షరీఫ్, ఎంపిఒ జలంధర్, పంచాయతీ కార్యదర్శులు రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ వచ్చినట్టే వచ్చి పోయింది..



**ప్రజాపక్షం/లోకే-శ్వరం:**మార్చి 17న టిజిపిఎస్‌సి ప్రకటించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాల్లో పిప్రి గ్రామానికి చెందిన రొడ్డ ప్రవీణ్ 183.8 మార్కులు పొందినప్పటికీ ఉద్యోగానికి సెలెక్ట్ అవ్వక పోవడం ఆశ్చర్యకరంగా మారింది.కష్ట పడి చదివినప్పటికీ అతని కంటే తక్కువ మార్కులు ఉన్న వేరే అభ్యర్థులను ఎంపిక చేయడం ఆయనను బాధేసింది.బాసర జోనల్‌లో ఓపెన్ విభాగం లో 96 ర్యాంకు సంపదించినప్పటికీ ఇతని వెనకాల ఉన్న ర్యాంకు వాళ్ళను ఎంపిక చేయడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ప్రభుత్వ ఉద్యోగాన్ని లక్ష్యంగా భావించి చదివిన ప్రవీణ్‌కి కన్నీళ్ళే మిగిలాయి.అధికారులు న్యాయం చేయాలని కోరారు.

# హ్యాపీనెస్ డేను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలి

### ఐడిజెఎన్ రాష్ట్ర కోకన్వీనర్ ఎడ్ల సంజీవ్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**ప్రపంచ మానవ అభివృద్ధిలో భాగంగా సరికొత్తగా నిర్వహించి ఐక్యరాజ్య సమితి ప్రతి సంవత్సరం మార్చి 20న ఇంటర్నేషనల్ డేను నిర్వహించాలని నిర్ణయించిందని ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్ట్ నెట్‌వర్క్ (ఐడీజెఎన్) తెలంగాణ రాష్ట్ర కోకన్వీనర్ ఎడ్ల సంజీవ్ అన్నారు. మార్చి 20న భూటాన్ దేశ రాజధాని తీంపులో ఇంటర్నేషనల్ హ్యాపీనెస్ డే అంతర్జాతీయ సదస్సును హాజరైన సంజీవ్ మాట్లాడారు. ఈ తరహా సదస్సులను రాష్ట్రంలో నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని సదస్సులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో ఐడీజెఎన్ రాష్ట్ర కమిటీ నుంచి ప్రతినిధిగా ఈ సదస్సుకు హాజరయ్యారు. అసోసియేషన్ ఆఫ్ బుద్ధిస్ట టూరిస్ట్ ఆపరేటర్స్ బుద్ధి సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథులుగా పద్మశ్రీ, లక్ష్మయ్య, భూటాన్ పారులోని ఎన్ఆర్‌సీ విద్య సంస్థల అధ్యక్షులు ఖుంజాగ్ దృక్ప తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ రిక్కా లింబాద్రి, బుద్ధిస్ట సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పాటిల్ మాట్లాడారు. ప్రపంచం మానవ అభివృద్ధిని సరికొత్తగా నిర్వహించిన ఐక్యరాజ్య సమితిని ఒప్పించి ప్రతి సంవత్సరం మార్చి 20న ప్రపంచ హ్యాపీనెస్ డేను జరుపుకునేలా కృషి చేసిన భూటాన్ ప్రభుత్వానికి ప్రత్యేకించి అక్కడి ప్రజలకు దక్కుతాయని పక్షలు వ్యాఖ్యానించారు. ప్రాశ్చత్య దేశాలు మానవ అభివృద్ధికి అనుసరించి ఆర్థిక విధానాలకు భూటన్ ప్రతిపాదించిన హ్యాపీనెస్ ఇండెక్స్ భిన్నమైనదన్నారు. ఇప్పటి దేశాల ఆదాయాలు మాత్రమే మానవ అభివృద్ధిలో ప్రధాన భాగంగా ఉన్నాయని, కానీ భూటాన్ చెప్పిన హ్యాపీనెస్ ఇండెక్స్ మానవ అభివృద్ధి పర్యవాలను పరిశీలించాలని సూచించిందని అభిప్రాయపడ్డారు. 8 లక్షల జనాభా కలిగిన భూటాన్ దేశం 8 వందల కోట్ల జనాభా కలిగి ప్రపంచం మానవాళిక సంతోషంగా జీవించటం ఎలాగో మార్గదర్శనం చేసిందని కొనియాడారు. ప్రపంచంలో మొదటిసారి భూటాన్‌లో సదస్సు నిర్వహించుకునే అవకాశం కల్పించిన భూటాన్‌రాజుకు ఇక్కడి సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వివిధ దేశాల నుంచి 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

# సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన

### కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ డి. ముఖ్తేశ్వర్



**ప్రజాపక్ష/ కాగజ్ నగర్ :**సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల నుంచి విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ డి. ముఖ్తేశ్వర్ సూచించారు. శుక్రవారం కాగజ్ నగర్ మండలంలోని బలగాల పిఎంశ్రీ స్కీమ్‌లో ఎంపికైన బాలురు 2 పాఠశాల కళాశాలలో విద్యార్థులకు బ్యాంకింగ్, ఆర్థిక సాఫల్యం, ఆన్‌లైన్ లావాదేవీలు, సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి. ముఖ్తేశ్వర్ మాట్లాడుతూ బ్యాంకింగ్ వ్యవస్థ, వడ్డీలు, బడ్జెట్, పొదుపు ప్రాధాన్యత, ఇఎంఐ వంటి అంశాలపై వివరించారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులను ఓపెన్ చేయకూడదని, అనామక ఫోన్ కాల్స్, సందేశాలకు స్పందించవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ షగుఫ్తా ఫిర్దౌస్, అధ్యాపకులు ప్రవళిక, అమ్జద్, డేనియల్, నాగరాజు, లక్ష్మీ నారాయణ, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం...

### మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా



**ప్రజాపక్షం / బాన్సువాడ:** వర్ని మార్కెట్ కమిటి పాలక వర్గ సభ్యులు మార్కెట్ కమిటి చైర్మన్ సురేష్ బాబా ఆధ్వర్యంలో మహారాష్ట్ర పర్యటనలో నాసిక్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు పండించే పంటలను, మద్దతు ధరతో విక్రయించే వెసులుబాటు విధి విధానంపై క్రయవిక్రయాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలో కూరగాయల సాగు విదానంపై సంబంధిత అధికారులతో వారు చర్చించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి ఛైర్మన్ సురేష్ బాబా మాట్లాడుతూ రైతులను బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే మార్కెట్ కమిటి ద్వారా మహారాష్ట్ర లోని పలు ప్రాంతాలను పరిశీలించడం జరిగిందన్నారు. రైతులకు లాభదాయకమైన పంటలను సాగుచేసే విధంగా ప్రోత్సహించి, పంటల క్రయ విక్రయాలకు మార్కెట్ కమిటి అనుసంధానంగా వ్యవహరిస్తు రైతులను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. శుక్రవారం పండరిపూర్ పుణ్య క్షేత్రంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ వర్ని మార్కెట్ కమిటి ఛైర్మన్ సురేష్ బాబా, వైస్ ఛైర్మన్ కొత్తిమీర్‌కర్ లక్ష్మణ్‌లను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ సురేష్ బాబా, వైస్ ఛైర్మన్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మోర్తాడ్ నూతన విడిసి ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ గ్రామంలో శుక్రవారం గ్రామాభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అభివృద్ధి అధ్యక్షుడిగా మోతే సుభాష్, ఉపాధ్యక్షులు ఎజివి చిన్నరెడ్డి, కోశాధికారి ఉప్పల రాజేశ్వర్, సెక్రెటరి రెడ్డి శ్రీనివాస్, చెక్ పవర్ గంగాధర్ గౌడ్, సలహాదారులు లింబాద్రి, జనరల్ సెక్రెటరి గోనుగోప్పల మోహన్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల



**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని న్యాయవాదుల భవన సముదాయంలో శుక్రవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నికల కమీషన్ న్యాయవాదులు నందకుమార్, గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ కౌన్సిల్ ఆదేశాల మేరకు ఎన్నికలను నిర్వహించనున్నారని వారు తెలిపారు. నేటి నుంచి 26వ తేది వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని 27వ తేదికి స్క్రూట్ని, 28వ తేదిన నామినేషన్ విత్ డ్రా ఉంటాయని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏప్రిల్ 4వ తేదిన ఉదయం 10గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తున్నారని అన్నారు. ఎన్నికల అనంతరం అదేరోజు సాయంత్రం ఎన్నికల కౌంటింగ్ నిర్వహించి గెలుపొందిన సభ్యుల జాబితాను ఐదవ తేదిన బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణకు పంపియనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు



**ప్రజాపక్షం/ జన్నారం :**ఎస్‌సి లోని నేతకాని కులస్తుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నేతకాని సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దుర్గం లక్ష్మీ నారాయణను శాలువాతో సన్మానించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఖానాపూర్ ఎంఎల్ఏ బెడమా బొజ్జు పటేల్ నేతకాని కులాన్ని గుర్తించి జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దుర్గం లక్ష్మీ నారాయణను నియమించడాన్ని ఆయన అభినందించారు. ఎంఎల్ఏకు నేతకాని సమాజమంతా రుణపడి ఉంటుందన్నారు. నేతకాని కులస్తులు సామాజిక, రాజకీయ, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, వారిని అభివృద్ధి చేయాలంటే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు అవసరమని దుర్గం రాజేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రాజేశ్వర్, రాష్ట్ర అధికార ప్రతినిధి గోల్లే రాజా మల్లు, జన్నారం మండల అధ్యక్షుడు రత్నం లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకటయ్య, బండారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంట మార్పిడిపై దృష్టి సారించాలి

### ఎడిఎ బానోత్ ప్రసాద్



**ప్రజాపక్షం/ మందమర్రి:** పంట మార్పిడి వల్ల అధిక లాభాలు సాధించవచ్చని చెన్నూరు ఎడిఎ బానోత్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మందమర్రి మండలం మామిడిగట్టు గ్రామంలో దుర్గం లింగయ్యకు చెందిన మామిడి తోటలో రైతులతో సమావేశం నిర్వహించి, పంట మార్పిడి ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పప్పు ధాన్యాల సాగు, ఆయిల్ పామ్ తో పంట మార్పిడి చేసినప్పుడు కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వ సబ్సిడీలు, మద్దతు ధరలపై వివరించారు. అలాగే వ్యవసాయ యాంత్రీకరణ పథకం, పంటల నమోదు, వరి, ఇతర పంటలకు వచ్చే చీడపీడలు, వాటి నివారణ చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి, ఉద్యాన అధికారి కల్యాణి, విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, అజయ్, మాజీ సర్పంచ్ కోట రాయలింగు, ఉప సర్పంచ్ సత్తయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గోసంగి కుల సంక్షేమ సంఘ కమిటీ పునరుద్ధరణ..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ పట్టణంలో కోసం సంఘ నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర గోసంగి కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నిర్మల్ జిల్లా కమిటీ సమావేశ పునరుద్ధరణ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో,జిల్లా అధ్యక్షుడిగా దాసరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కుచనపెల్లి త్రివేంధర్,అధికార ప్రతినిధిగా కత్తెరపాక శ్రీధర్, గౌరవ సలహాదారులుగా దండు రాజేశ్వర్, తైదల శంకర్,సోన్నాయిల రవి,ప్రచార కార్యదర్శిగా దాసరి నాగరాజ్,సంయుక్త కార్యదర్శిలుగా జన్నారపు రాకేష్,మునుగురి గంగేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గోసంగి సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగ ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్సిలు మల్యాల సాయి చందు,జన్నారపు రాజేష్,రాష్ట్ర గోసంగి సంఘ కమిటీ సభ్యులు రవీందర్,తిరుపతి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణికి 10 వేల ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**సాఫ్ట్‌బాల్ భారత జట్టుకు ఎంపికైన జక్రాన్‌పల్లి గ్రామానికి చెందిన గన్న లక్ష్మణ్ కూతురు గన్న వర్షిణికి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మాజీ నరేష్ ఖర్చుల నిమిత్తం 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా భారత జట్టుకు ఎంపికైన క్రీడాకారునికి శుభాకాంక్షలు తెలిపారు. భారత జట్టు తరపున ఆడి జిల్లాకు పేరు తీసుకరావలని కోరారు.

# లాభాల బాటలో జిల్లా సహకార బ్యాంకు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**జిల్లా సహకార బ్యాంకు లాభాల బాటలోకి రావటం సంతోషమని బ్యాంకు చైర్మన్ రమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బ్యాంకు చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గ సమావేశం జరగగా 202425లో బ్యాంకు వ్యాపార కార్యకలాపాలు 1800 కోట్ల నుండి 2100 కోట్లకు పెరిగిన శుభ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సభ్యులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలను,ఏర్పాట్లను పరిశీలించిన ఎస్‌పి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**తెలంగాణ రాష్ట్ర వా ్యప్తంగా శుక్రవారం నుండి ప్రారంభమైన 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో నిర్మల్ జిల్లాలోని బైంసా పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో గల పరీక్ష కేంద్రం జిల్లా ఎస్‌పి ప్రత్యక్షంగా సందర్శించి,అక్కడి బ ందోబస్తు ఏర్పాట్లను,పరీక్షా రాయడానికి వచ్చిన విద్యార్థిని,విద్యార్థులకు ఉండవలసిన కనీస సదుపాయాలు,అత్యవసర మెడికల్ సేవల గురించి పర్యావేక్షించారు.అనంతరం ఎస్‌పిమాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 10వ తరగతి పరీక్షల నిర్వాహణ గైడ్ లైన్స్ పాటిస్తూ,విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్‌ఎస్‌ఎస్ యాక్ట్2023 అమలులో వుంటుందని,పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్‌పి వివరించారు.పరీక్షా కేంద్రాల దగ్గర ఉన్నటువంటి అన్ని జిరా క్స్ సెంటర్స్ మూసివేయాలని ముందుగానే నోటీసులు జారీ చేసి,మూసివేయించడం జరిగింది అన్నారు.పరీక్షా కేంద్రం వద్ద ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లైతే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అవినాష్ కుమార్ ఐపిఎస్,ఇన్స్పెక్టర్ నైలు,గోపినాథ్ తదితరులు ఉన్నారు.

# అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి సంఘాల నాయకులను విడుదల చేయాలి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**విద్యారంగానికి కేవలం 7.57 మాత్రమే నిధులు బడ్జెట్లో కేటాయించడాన్ని నిరసిస్తూ పిడిఎస్యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్ళనీయకుండ రాష్ట్రంలో ఉన్న నాయకుల అక్రమంగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు సింగర్ వెంకటేష్ మాట్లాడుతూ విద్యారంగానికి అతి తక్కువ నిధులు 7.57 శాతం మాత్రమే కేటాయించడాన్ని వ్యతిరేకస్తూ పిడిఎస్‌యూ రాష్ట్ర కమిటీ తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడిని భగ్నం చేయడానికి,విద్యార్థి గొంతులను నొక్కే ప్రయత్నంలో భాగంగానే పోలీసులు అక్రమంగా అరెస్టులకు పునుకున్నారు.ఇలాంటి చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏడో గ్యారంటీగా ఇచ్చిన ప్రజాస్వామిక పాలన అందిస్తామని అన్నారు.విద్యారంగానికి అతి తక్కువ నిధులు కేటాయించడం వలన పెండింగ్లో ఉన్నటువంటి విద్యార్థుల స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని అన్నారు.అద్దె భవనాలలో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్స్,గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి.ముఖ్యంగా విద్యాశాఖకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర దాటుతున్నప్పటికీ కూడా ఇంతవరకు కనీసం విద్యాశాఖకు ఒక మంత్రిని కూడా కేటాయించకపోవడం చాలా సిగ్గుచేటు,కాబట్టి వెంటనే మంత్రిని కూడా కేటాయించాలని డిమాండ్ చేశారు.యూనివర్సిటీల అభివృద్ధి కోసం కూడా ఒక్కొక్క యూనివర్సిటీకి 1000 కోట్లు కేటాయించాలి.మరి ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఒక యూనివర్సిటీ కేటాయిస్తామని చెప్పినటువంటి సీఎం అసెంబ్లీలో ఈ యొక్క యూనివర్సిటీకి కనీసం బడ్జెట్ కూడా కేటాయించకపోవడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులకు ఉన్నత విద్య దూరం అవుతున్నటువంటి పరిస్థితి ఉంది.కాబట్టి విద్యావ్యవస్థ బాగుపడాలంటే కనీసం విద్యారంగానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యరంగానికి డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టు చేసి,విద్యార్థి యువకుల గొంతు నొక్కడమే ప్రజలు ప్రజాస్వామ్య పాలననా? కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. కాబట్టి అక్రమ అరెస్టులను ప్రజలు,ప్రజాస్వామిక వాదులు,మేధావులు ఖండించాల్సిందిగా కోరుతున్నాము.

# బిటి రోడ్డు సగం పోశారు.. సగం మరిచారు...



**ప్రజాపక్షం / మాక్లూర్ :**ఆర్మూర్, బోదన్ నియోజకవర్గాలకు మధ్యలో చిక్లి, పెద్దవాగు వంతెన ఉంది. గత కొంతకాలంగా ఈ వంతెనపై చాలా గుంతలు ఏర్పడ్డాయి. ఎన్నో ప్రమాదాలు జరిగి ఎంతో మందికి గాయాలయ్యాయి. పలుమార్లు ప్రజలు ప్రజాప్రతినిధులకు అధికారులకు మొరపెట్టుకోవడంతో అధికారులు వంతెనపై సగం పక్క రోడ్డుపోసి మరోపక్క వదిలేశారు. రెండు నియోజకవర్గాలకు సంబంధించి ఉండడంతో ఎప్పుడు వాహనదారులు రద్దీతో ఈ రోడ్డు ఉంటుంది. ఇప్పుడు ఈ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. కాస్తంత వర్షపు చినుకులు పడితే వంతెనపై రోడ్డు పూర్తిగా జలమయమై పోసిన సగం రోడ్డు వాహనదారులకు కనిపించకుండా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల పోస్టాఫీస్‌కు సంబంధించిన ఉద్యోగి, మరో ఉపాధ్యాయులు, వ్యవసాయ కూలీ ఈ రోడ్డుపై పడి తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రి పాలయ్యారు. పలుమార్లు అధికారులను ఆశ్రయించినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. బోధన్, ఆర్మూర్ నియోజకవర్గాల మధ్యలో ఈ వంతెన ఉండడంతో రెండు నియోజకవర్గాల అధికారులు గానీ, ప్రజాప్రతినిదులు గానీ ఎవరు పట్టించుకుంటారో తెలియని పరిస్థితి ఏర్పడింది. బోధన్ నియోజకవర్గ అధికార పార్టీ మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత ఎమ్మెల్యే ఉండి కూడా వంతెనపై ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా స్పందించకుండా వ్యవహరిస్తున్నాడని నియోజకవర్గ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో చిక్లి, జన్నేపల్లి వంతెన ప్రమాదాలకు నిలయంగా మారిందని, తక్షణమే అధికారులు ప్రజాప్రతినిదులు చొరవ తీసుకొని వంతెనపై రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని వాహనదారులను, నియోజకవర్గ ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి:ఎంఎల్‌ఎ



**ప్రజాపక్షం/బోధన్:**వేసవి కాలం సమీపిస్తున్న దృష్ట్యా గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంఎల్‌ఏ సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా సాలూరా మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని మాజీ మంత్రి, ఎంఎల్‌ఏ సుదర్శన్ రెడ్డి ప్రారంభించి, మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను అందించాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ లబ్దిదారులకు చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ అధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతిరెడ్డి రాజారెడ్డి, పిసిసి డెలిగేట్ గంగా శంకర్, బోధన్ మండల అధ్యక్షులు నాగేశ్వర రావు, తహసీల్దార్ శశిభూషణ్, ప్రత్యేక అధికారి అల్లె జనార్ధన్, నరేందర్ రెడ్డి, మందర్న రవి, బోధన్ ఏఎంసి వైస్ చైర్మన్ శంకర్, అల్లె రమేష్ నాయకులు , గ్రామస్తులు పాల్గొన్నా రు.

# సిసిరోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎంఎల్‌ఎ



**ప్రజాపక్షం/నిజాంసాగర్;** మహ్మద్‌నగర్ మండలంలోని ఆయా గ్రామాలలో సిసిరోడ్ల నిర్మాణానికి గాను 1.35 కోట్ల రూపాయలు మంజూరైనట్లు మహ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని తుంకిపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలచే కొనసాగుతున్నసిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద మండలంలోని ప్రతీ గ్రామానికి సిసిరోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, గడిచిన 20 రోజుల్లో కోటి రూపాయలతో సిసిరోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, మరో నాలుగు రోజుల్లో వంద శాతంపనులు పూర్తవుతాయని తెలిపారు. ఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద మురికి కాలువలు సైతం ఆయా గ్రామాల్లో నిరన్మిస్తున్నామని, పనులు పూర్తయితే సమస్యలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి తలంబ్రాల గోడ ప్రతులను ఆవిష్కరించిన డిపో మేనేజర్



**ప్రజాపక్షం /బాన్సువాడ :**బాన్సువాడ పట్టణంలోని ఆర్‌టిసి డిపో కార్యాలయంలో శుక్రవారం ఆర్‌టిసి డిపో మేనేజర్ సరితా దేవి సీతారాముల కళ్యాణ తలంబ్రాల గోడ ప్రతులను కార్గో ఎటిఎం పాల్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరామ నవమిని పురస్కరించుకొని భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణ తలంబ్రాలను టిజిఎస్ ఆర్‌టిసి కార్గో ద్వారా ఇంటి వద్దకే తలంబ్రాలను పంపడం జరుగుతుందని, భక్తులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 9154298729 నెంబరు ద్వారా తలంబ్రాల కొరకు బాన్సువాడ, బిచ్కుంద, పిట్లం, ఎల్లారెడ్డి, గోపాల్‌పేట్, మద్నూర్ కార్గో కేంద్రాలలో బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.

# డౌన్ సింద్రోమ్‌తో పుట్టిన పిల్లల తల్లిదండ్రులు బాధపడవద్దు

## సీనియర్ సివిల్ జడ్జీ పద్మావతి




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**డౌన్ సింద్రోమ్‌తో పుట్టిన పిల్లల తల్లిదండ్రులు బాధపడవద్దని మానసిక దివ్యాంగులకు, డౌన్ సింద్రోమ్‌తో పుట్టిన పిల్లలకు సేవ చేయడం అభినందనీయమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పి.పద్మావతి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మారుతినగర్‌లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ప్రపంచ డౌన్ సింద్రోమ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ పద్మావతి మాట్లాడారు. ఇది జన్యు పరమైన వ్యాధి అని డౌన్ సింద్రోమ్ పిల్లలు పుట్టడానికి నివారణ చర్యలు లేవని, గర్భ విచ్ఛిత్తి మాత్రమేమార్గమన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సిద్ధయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, పిల్లల తల్లిదండ్రులు మానసిక వికలాంగ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ పోటీల్లో పాల్గొన్న డౌన్ సింద్రోమ్ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

## విద్యార్థులకు అండగా బిఆర్ఆర్ ఫౌండేషన్



**ప్రజాపక్షం/కొమురవెల్లి:** కొమురవెల్లి మండలంలోని గురువన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువు తున్న విద్యార్థులకు పరీక్ష కేంద్రానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇటీవల గ్రామానికి వచ్చిన బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డికి గ్రామానికి చెందిన నాయకులు విద్యార్థుల రవాణా సమస్యను తెలపడంతో స్పందించిన రాజేందర్‌రెడ్డి విద్యార్థులకు పరీక్ష కేంద్రా నికి వెళ్లేందుకు తన సొంత ఖర్చులతో రెండు ఆటోలను పెట్టి రవాణా సౌకర్యం కల్పించారు.కొమురవెల్లి మండలంతో పాటు గురువన్నపేట గ్రామానికి అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్న బీఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డిని పదవ తరగతి విద్యార్థులు తల్లిదం డ్రులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

## చిట్యాల మండల నూతన గిర్దావరుగా రాజేందర్

**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల మండల నూతన గిర్దావరుగా పోకల రాజేందర్ బాధ్యతలు చేపట్టగా గతంలో చిట్యాల ఆర్ఐగా పని చేసిన భాస్కర్ల రాజు బది లీపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఓడి ఎఫ్ కు బదిలీ కాగా మల్హర్ మండల్ ఆర్ఐగా విధులు నిర్వహించిన రాజేందర్ చిట్యాల మండల తహసీల్దార్ కార్యాల యంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చినట్లు చిట్యాల తాహశీల్దార్ నల్లబెల్లి హేమ తెలిపారు.

# ఫైరింగ్ లో మంచి మెలకువలు నేర్చుకోవాలి

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్న ఎస్పి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఫైరిం గ్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని మంచి మెల కువలు నేర్చుకోవాలని జిల్లా ఎస్పీ కిరణ్ కారే అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మామునూరు బెటాలియన్ సమీపంలోని ఫైరింగ్ రేంజ్‌లో జయశంకర్ జిల్లాలోని పోలీసు అధికారులు ఈ ఏడాదికి సంబంధించిన ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ఈ సాధ నలో ఎస్పీ కిరణ్ ఖరే, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పిస్టల్‌తో, ఏకె 47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, వివిధ ఆటోమేటిక్ వెపన్లతో ఫైరింగ్ సాధన చేశారు. పోలీసు అధి కారులు తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీ రుపై పరిజ్ఞానం పెంచుకోవాలని ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పోలీ సులు విధి నిర్వహణలో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ఫైరింగ్‌లో పోలీసు అధికా రులు, సిబ్బంది పాల్గొని మంచి మెలకువలు చేర్చుకోవాల న్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమైనవన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజల మాన, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండా లని పిలుపునిచ్చారు. ఫైరింగ్‌లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కార్య క్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి ఏ సంపత్ రావు, డి.ఎస్.పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్ తెలిపిన మంత్రి

పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఉచిత పెన్నుల పంపిని చేసిన కాంగ్రెస్ నేతలు



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** శుక్రవారం నుండి ప్రారంభ మైన పదవతరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థిని విద్యార్థు లకు తెలంగాణ బి సి మరియు రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు అందరికి ఆల్‌దా బెస్ట్ విషెస్ తెలు పుతు మంత్రి ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఉచితంగా పెనున్నలు పంపిని చేశారు. ఈ సందర్భంగా జిల్లాగ్రందాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, మాట్లాడుతూ పరీక్షలు వ్రాసే ప్రతి విద్యార్థిని విద్యార్థులు ముందు భయం వీడి ధర్యంతో ప్రరీక్షలు వాస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి మన నియోజకవర్గంను జిల్లాలో ప్రథమ స్థానంలో నిలపాలని కొరారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య కోసం నిధులను ప్రత్యేకంగా కేటాయిస్తుతందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణమైన విద్యతో పాటు మంచి వస తులు కల్పిస్తుందని అన్నారు. ఈ లాంటి అవకాశాలను ప్రతి ఒక్కరు వినియోగించుకుని తమ భవిశ్యత్తుకు మీరే బాటలు వేసుకోవాలని కొరారు. ఈ కార్యక్రమంతో నాయ కులు చిత్తారి రవిందర్, జే ఏ సి నాయకుడు వీరన్నయా దవ్, ఫోర్‌లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు స్వర్ణలత, సరో జన, నాయకులు రజిత, హసన్, దండిలక్ష్మి కొంరయ్య, మైదంశెట్టి వీరన్న, నర్సగౌడు, సంజీవరెడ్డి, శ్రీనివాస్, తది తరులు పాల్గొన్నారు.

## కొత్తపేట అంగన్వాడీ కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు

ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద

**ప్రజాపక్షం/చిట్యాల:** అంగన్వాడి కేంద్రంలో ఎండా కాలం కావడం వలన పిల్లలను, తల్లులను దృష్టిలో పెట్టు కొని చల్లటి త్రాగునీరు కోసం అంగన్వాడీ కేంద్రంలో చలి వేంద్రమును ఏర్పాటు చేయడం చక్కటి కార్యక్రమమని ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గ్రామంలోని మహిళలు సౌజన్య, మౌనిక వారి సౌజన్యంతో కుండలను ఇవ్వగా అంగన్వాడి టీచర్ ఉమా దేవి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ముఖ్య అతిథిగా హాజరై వారితో కలిసి ప్రారం భించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వేసవికాలం అయినందున పిల్లలకు గర్భవతి, బాలింతలకు పరిశుభ్ర మైన చల్లటి మంచినీటిని అందించాలని ప్రతి రోజు ఏదైనా ఒక్క నీటిని అనగా బావి, బోరు, లేదా నల్ల నీళ్లైనా ఏదైనా ఒక నీటిని వాడాలనీ లేదా రోజు ఒకరకమైన నీటిని వాడ కూడదని, వాడడం వల్ల పిల్లలకు తల్లులకు డయేరియా లాంటి జబ్బులు వచ్చే అవకాశం ఉందనీ ఎనీటిని వాడిన తప్పనిసరి వడకట్టాలి తెలుపుతూ, చలివేంద్రం ఏర్పాటు చేయుట మంచి ఆలోచనని కొనియాడారు. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో కూడా చల్లటి మంచినీటి కోసం మట్టి కుండలు లేదా రంజన్లను ఏర్పాటు చేసుకోవా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, తల్లులు, చిన్నారులు, ఆయా మల్లమ్మ పాల్గొన్నారు.

## సమాజంలో మార్పుకు యువతే మార్గదర్శకులు

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి




**ప్రజాపక్షం/దేవరుప్పుల:** సమాజంలో మార్పుకు యువతే మార్గ దర్శకులని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పార్టీ కార్యాలయంలో మండలం లోని వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి హాజరై మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే యువత బలో పేతం కావాలన్నారు. యువతే ఈ దేశ భవిష్యత్తు కావున మీరు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలన్నారు. ఈ సమావేశంలో కొడకండ్ల మార్కెట్ చైర్మన్ నల్లా అండాల్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

## మంత్రిపై అర్థరహితమైన అరోపణలు చేస్తే సహించం

**ప్రజాపక్షం / హుస్నాబాద్:** హుస్నాబాద్ పట్టణంలోని రేణుక మాత ఎల్లమ్మ దేవాలయ భూ వివాదం కోర్టు పరిదిలోల ఉన్నం దున ఎవ్వరు మంత్రిపై అర్థరహితమైన అరోపనలు చేస్తే సహిం చేది లేదని జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి ఘటుగా స్పందించారు. శుక్రవారం అయన హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 265సర్వేనంబర్ లోగల భూమి 4ఎకరాల 8గుంటలు ప్రయివేటుకు సంబందించి దని తెలిపారు. కాగితాల ప్రకారం ఇప్పుడున్న 4 ఎకరాల 4గుం టల భూమి కంటే ఒక ఇంచు ఎక్కువ ఉన్న అట్టి భూమిని వారు తీసుకోవచ్చని తెలిపారు. భూములకలు సర్వేనంబర్లు లేని సమ యంలో 12వశతాబ్దంలో రాణి రుద్రమ దేవి కాలంలో హుస్నాబా ద్‌లో ఎల్లమ్మ దేవాలయం కట్టించారని పేర్కొన్నారు. అయినప్పటి కిని కొందరు వ్యక్తులు అట్టి భూమి కోర్టు పరిదిలో ఉన్నందున కొందరు వ్యక్తులు కావాలని కొన్ని చానల్లలో రాని పోని ప్రకట నలు చేస్తు మంత్రిని వివాదంలోకి లాగడమసరికాదని అన్నారు. 756 ఏళ్ల నాటి చరిత్ర ఉన్న దేవాలయం భూమిని ఎవ్వరు దానం చేయలేదని అన్నారు. అట్టి భూమి పట్టణానికి సంబందించిన ముగ్గురి పేర్లపై ఉన్నందున వారితో 2005లో అప్పటి తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి వారి నుండి దాన పత్రం తీసుకున్నారని తెలిపారు. అ భూమిని దేవాలయం పేరున రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని అన్నారు. అనవసరంగా మంత్రిపై లేని పోని ప్రకటనలు యిస్తే చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు ట్రక్ షీట్ అందించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేం దర్ జి తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకు లకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ, జిల్లాలో రబీ (యాసంగి) ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుది ట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 92,113 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 145 ధాన్యం కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలి పారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివ రాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలు సుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థా యిలో 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించా లని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొ న్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్ప నిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటు వంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొను గోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొ న్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహ కులు పరిశీలించాలని, ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సైతం గని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలె క్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో వాట్స్అప్ గ్రూపులు తయారు చేశామని, కొనుగోలు ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలి పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్ట కపోయినా, వాటిని సరిగా వినియోగించకపోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకో వడం జరుగుతుందని, మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజా వుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి సదానందం, ఆర్డీఓ వెంక టేష్, డిఎంజిసిసి ప్రతాప్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధి కారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, తహసీల్దార్లు, సంబంధిత అధి కారులు, తదితరులు పాల్గొన్నారు